# మీ జాబులు - మా జవాబులు

**ప్రొఫెసర్ వి.వి.రామనాధంగారు, న్యూయార్క్.**

ఈ పత్రిక సంపాదకత్వములోను, అంతకు మించి దాని నిర్వహణలోను మీరు ఎంత శ్రమపడుతున్నారో, అలాంటి ధక్కామొక్కీలలో నలిగిన నాకు విదితం అవుతుంది. వ్రాసిన విషయాలెంత విజ్ఞాన స్ఫోరకములో అవి ఏర్పఱచిన తీరు అంత ఆకర్షణీయంగా ఉన్నది. ముఖ్యంగా శ్లాఘింపదగినవి: చరిత్రకెక్కిన చరితార్థులు, ఆంధ్రవైభవము, అట్టమీది బొమ్మలు. (ఈ జనవరి 2007 బొమ్మలో "అతని" మొగం కనపడేట్లు ఉంటేబాగుండేది.) "చెప్పుకోండి చూద్దాం!", "సమస్యలతోరణం" - ఇలాంటివి చిన్నపిల్లలకే కాదు ఏళ్ళలెక్కను పెద్దలయిన చాలా మందికి కూడా కనుతెఱపు కలిగిస్తాయి.

అంతా పొగిడితే నేను సరిగా చదవలేదేమో అనిపించవచ్చును. అక్టోబరు, జనవరి సంచికలలో దొర్లిన కొన్ని తప్పులను తెలియజేస్తున్నాను.

| తప్పు | ఒప్పు | సంచిక | పుట |
|---|---|---|---|
| పఠము | పటము | అక్టోబరు 2006 | 9 - 13, 19, 36 |
| పఠము | పటము | జనవరి 2007 | 8, 25 |
| ప్రస్థావించు | ప్రస్తావించు | అక్టోబరు 2006 | 29 |
| తర్లిపోయ్యేడువేళ | తరలి పోయెడు వేళ | జనవరి 2007 | 15 |
| తగినవారలు | తగినవారు | జనవరి 2007 | 15 |
| మాత్రమేగాని | మాత్రమెగాని | జనవరి 2007 | 15 |

అక్టోబరు 2006 సంచిక 27వ పేజీలో సర్వేపల్లి రాధాకృష్ణన్ పదవీ కాలము తప్పుగా ప్రచురించడం జరిగింది. పదవీకాలము మే 13, 1962 నుండి మే 13, 1967.

**అక్టోబరు 2006, జనవరి 2007 సంచికలలో తప్పులు దొర్లినందుకు క్షమించమని మనవి. నేడు సంఘమిత్ర పత్రిక క్రమం తప్పకుండా ప్రచురించబడడానికి రామనాధంగారి లాంటి వారి ప్రోత్సాహం ఎంతైనా దోహదం చేస్తున్నదన్నది నిజం. పత్రికను నిశితముగా పరిశీలించి, వారి అమూల్యమైన సలహాలను అందించిన రామనాధంగారికి ధన్యవాదములు. ॥సం॥**

*** *** ***

**Krishna M. Gutala, California.**

Received the Sankranti issue of Sangha Mitra containing so many good educative, informative and recreational articles suited to different tastes and age groups. Articles like those on life of Ghantasala, the meaning of Sakti Kendra-s, the one on Andhra Vaibhavam, Tadhaastu Devatalu, etc., merit special mention. I congratulate and appreciate the efforts put in by yourself and your able team.

We admire the variety of topics covered, suitable for various age groups. In those 36 to 40 pages were packed so many items including: Crossword Puzzles, Quiz, Palindromes, Question-Gallery (all being food for thought), Jokes, Lives of Great Men, Festivals, Children's Section, Customs and Traditions, General Knowledge, the very educative Mathematrix, and other interestring articles. Rightly you call it 'Vignyaana, Vinoda, Vikasa'.

I can imagine the amount of effort you and other members of the Editorial Staff, must be putting in, in the planning and execution, scripting of articles and quizzes, as also collection of material from various Contributors. Then, editing, typing and printing. A mammoth project indeed. I heartily congratulate you and your Associates for the splendid social service you are rendering to the community, including children and youth, who are thru this medium learning so much of our Native Land. 'Sangha Mitra' (Friend of the Community) is a nice name. The regularity of the nine Issues in these two years, is admirable and speaks volumes of your, and your Associates' dedication and commitment. The Indian community must be grateful to you and the Sangha Mitra staff, for this splendid opportunity of having access to such an interesting, educative and enlightening Magazine.

Wishing Sangha Mitra all the best, in its service to the community.

**Thank you very much for your comments! Credit goes to everyone of us. If there is a reader then only writer exists. Every thing (we need) is around us, but we need to understand 'what exactly we need'.**

*** *** ***

**దేవర వెంకట్.**

సంక్రాంతి సంచిక బాగుంది. నాదో చిన్న సలహా. గ్రాంథికం పాలు కొంచెం ఎక్కువ ఉన్నట్లు అనిపించింది. వ్యవహారికంలో ప్రచురిస్తే సహజంగా ఉండి, ఎక్కువ మంది ఆకర్షితులౌతారు. గ్రాంథికం ఎప్పుడూ కృత్రిమముగానే ఉంటుంది. అందుకే గిడుగువారు గొప్ప ఉద్యమము తెచ్చి వ్యవహారికాన్ని స్కూలు పుస్తకములలో ప్రవేశపెట్టడము జరిగింది. పండితులకు వ్యవహారికం వ్రాయడం కష్టం. కాని పాఠకులకు గ్రాంథికం చదవడం చాలా కష్టం. ఇది నా సలహా మాత్రమే!

**ఈ పత్రికలోని అంశములు చాలావరకు సరళమైన భాషలోనే ప్రచురించడం జరుగుతున్నది. మీరు గ్రాంథికం అనుకుంటున్నది ఏ విషయాన్నో తెలియజేస్తే, మీ సలహాను సమీక్షించడానికి ప్రయత్నిస్తాము. మీ ఉద్దేశ్యము మాండలికములో ప్రచురించమని అయితే, ఒక ప్రాంతములోని మాండలికమును మరొక ప్రాంతమువారు అర్థము చేసుకొనుట కష్టము. అలా ప్రచురించడం సాధ్యం కాదు. ॥సం॥**